క్లుప్తంగా

మూఢ నమ్మకాలను వీడాలి



బాల్కొండ: సమాజంలో మూఢనమ్మకాలను వీడాలని ముప్కాల్ ఎస్సై భాస్కరచారి అన్నారు. ముప్కాల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పోలీస్ కళాజాత ఆధ్వర్యంలో ఆయన విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మహిళల భద్రత కోసం షీటీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏఎస్సై సురేశ్, కళాబృందం సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొట్టుకుపోయిన రోడ్డు పరిశీలన



పెర్కిట్(ఆర్మూర్): ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ గ్రామంలో కొట్టుకుపోయిన రోడ్డును ఆర్అండ్‌బీ డీఈ నాందేవ్ శుక్రవారం పరిశీలించారు. గోవింద్‌పేట్ నుంచి సాహెబ్‌పేట్ వరకు డబుల్ రోడ్డును నిర్మించనున్నారు. ఈ నెల 5న రోడ్డు నిర్మాణ కాంట్రాక్టు టెండరు ప్రక్రియ నిర్వహించనున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్



బోధన్ రూరల్: మండలంలోని ఊట్‌పల్లిలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వెయ్యాలన్నారు. నాయకులు గంగాశంకర్, పాషా, నాగేశ్వర్ రావు పాల్గొన్నారు

ఎన్డీఎస్ఎల్ కార్మికుల సమస్యను పరిష్కరించాలి



బోధన్: ఎన్డీఎస్ఎల్ కార్మికులకు రావాల్సిన బకాయి వేతన సమస్యను ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని కార్మిక సంఘ నాయకులు కోరారు. పట్టణంలోని షుగర్ ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 28వ రోజు కొనసాగాయి. కార్మికులు మంగీయా, అన్వర్‌మియాలు పాల్గొన్నారు.

పెరిగిన ధరలను తగ్గించాలి



వర్ని: పెరిగిన ధరలను తగ్గించి పేదలను ఆదుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శుక్రవారం మోస్రా తహసీల్దార్ శ్రీకాంత్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. దేశంలో పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేసి, కేంద్ర ప్రభుత్వం పేదలను ఆదుకోవాలన్నారు. నాయకులు నన్నేసాబ్, సత్యనారాయణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పశువులకు టీకాలు



మాక్లూర్: మండలంలోని ఒడ్డెట్‌పల్లి, ముత్యంపల్లి గ్రామాలలో శుక్రవారం పశు వైద్య సిబ్బంది పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. మండల పశు వైద్యాధికారులు ఉమా సహేర్, కిరణ్‌దేశ్‌పాండే, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యం, సిబ్బంది ఉన్నారు.

రుద్రూర్: పోతంగల్ మండలం కొడిచర్ల గ్రామంలో పశువులకు గాలికుంటు టీకాలను పశు వైద్య సిబ్బంది వేశారు. మండల పశువైద్యాధికారి సురేశ్‌కుమార్, సర్పంచ్ పుష్పలత, సిబ్బంది సుధీర్,గోపాల మిత్రులు పాల్గొన్నారు.

చెరువులో చేప పిల్లల విడుదల


బాల్కొండ: మండల కేంద్రంలోని ఊర చెరువులో శుక్రవారం ప్రభుత్వం సరఫరా చేసిన చేప పిల్లలను సర్పంచ్ బూస సునీత చెరువులోకి విడుదల చేశారు. ఎంపీడీవో సంతోష్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు, మత్స్యకారులున్నారు.

సమస్యల్లో కిసాన్‌నగర్ పాఠశాల

- శిథిలావస్థలో తరగతి గదులు
- అధ్వానంగా మరుగుదొడ్లు
- నీటిసౌకర్యం అంతంతే!
- ఇబ్బందుల్లో విద్యార్థులు



ధ్వంసమైన మరుగుదొడ్డి తలుపు



కిసాన్‌నగర్ పాఠశాలలో పగిలిన పైకప్పు రేకులు

బాల్కొండ: మండలంలోని కిసాననగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమస్యలతో సతమతమవుతుం ది. పాఠశాల తరగతి గదులు రేకులతో నిర్మించారు. రేకులు మొత్తం పగిలి వర్షం కురిస్తే గదుల్లో నీరు చేరుతుంది. గోడలు వర్షానికి తడిసి శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో ఉపాధ్యాయులు ఒకటే తరగతి గదిలో అన్ని తరగతుల విద్యార్థులను కూర్చోబెడుతున్నారు. ఐదు తరగతి విద్యార్థులను ఒకే గదిలో కూర్చోబెట్టి బోధించడం తీవ్ర ఇబ్బంది అవుతుంది. మధ్యాహ్న భోజన వంటకు న తిప్పలు తప్పడం లేదు. కనీస సౌకర్యాలు కూడ సరిగా లేవు. మూత్రశాలల, మరుగు దొడ్ల తలుపులు విరగిపోయి దర్శనమిస్తున్నాయి. నూతనంగా రెండు నిర్మించారు. కానీ నాణ్యత పాటించ పోవడంతో మూణ్నాళ్ల ముచ్చటనే అయింది.

బోరుబావి సౌకర్యం లేదు..

పాఠశాలలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. పాఠశాలకు కేవలం మిషన్ భగీరథ పైపు లైన్ ద్వారా మాత్రమే నీటి సరఫరా ఉంది. అది ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే వస్తున్నా, సరిపడ నీరు రావడం లేదు. దీంతో విద్యార్థులు ఇళ్ల నుంచి నీటిని తీసుకు రావాల్సిన దుస్థితి ఏర్పడింది. పాఠశాలకు బోరు బావి తవ్వించాలని ఏళ్ల తరబడి వేడుకుంటున్న ఇప్పటి వరకు పట్టించుకోలేదు. ఫలితంగా నీటి కొరతను విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలకు నూతన తరగతి గదులను నిర్మించాలని, నీటి సౌకర్యం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

నీళ్లు లేక ఇబ్బందిగా ఉంది..



పాఠశాలల్లో తాగు నీరు లేక ఇబ్బందిగా ఉంది. మధ్యాహ్న భోజనం వంట చేయుటకు కూడ పక్క ఇళ్ల నుంచి తీసుకురావాల్సి వస్తుంది. నీటి సౌకర్యం లేక ఒకటొచ్చిన, రెండోచ్చిన బయటకే పోతున్నాం.

– అభిలాష్, విద్యార్థి

తరగతి గదులను నిర్మించాలి..



పాఠశాలలో తరగతి గదులు మొత్తం ఊరుస్తున్నాయి. దీంతో అన్ని క్లాస్‌లు ఒకటే గదిలో కూర్చుండబెడుతున్నారు. దీంతో ఏం చదువాలో తెలియడం లేదు. కొత్త గదులు నిర్మించాలి.

– కాసిఫ్, విద్యార్థి

'మున్సిపల్ అవినీతి'పై విచారణ జరపాలి



మున్సిపల్ కార్యాలయంలో బైఠాయించిన బీజేపీ నాయకులు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్‌లో జరుగుతున్న అవినీతిపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరపాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. రైతుబజార్‌లో నిర్లక్ష్యంగా పడేసిన మొక్కలను మున్సిపల్ అధికారులు ఎక్కడికి తరలించాలో చెప్పాలన్నారు. ఈమేరకు శుక్రవారం వారు మున్సిపల్ మేనేజర్ చాంబర్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి జీవీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. హరితహారం మొక్కలపై ప్రభుత్వం రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నా అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిధులు మట్టి పాలవుతున్నాయని అన్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. అధికారులు స్పందించి విచారణ జరపాలన్నారు. నాయకులు నూతుల శ్రీనివాస్‌రెడ్డి, మందుల బాలు, ఆకుల శీను, యుగేందర్, తిరుపతి నాయక్, రాజ్‌కుమార్, బాసెట్టి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఉర్సు ప్రారంభం



బోధన్‌లోని హజ్రత్ సయ్యద్ షా జలాల్‌బుకారి దర్గా..



మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఏసీపీ రవీందర్ రెడ్డి

బోధన్: పట్టణంలోని హెడ్ పోస్టాఫీసు సమీపంలో ప్రాచీన చారిత్రక నేపథ్యం గల హజ్రత్ సయ్యద్ షా జలాల్‌బుకారి దర్గా ఉత్సవాలు శనివారం రాత్రి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 4 వరకు కొనసాగుతాయి. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దర్గాను విద్యుత్ దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు..

దర్గా ఉత్సవాల నిర్వహణకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని బోధన్ ఇన్‌చార్జి ఏసీపీ రవీందర్‌రెడ్డి తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం ఆయన శాఖ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఉత్సవాలు నేపథ్యంలో 24 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పికెటింగ్‌లు ఏర్పాటు చేశామని, బందోబస్తుకు ఎస్సైలు, ఏఎస్ఐలు, కానిస్టేబుల్స్, ప్రత్యేక బలగాలు 120 మందితో బందోబస్తుకు నియమించినట్లు పేర్కొన్నారు. టౌన్ సీఐ ప్రేమ్‌కుమార్ ఉన్నారు.

ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి



మాట్లాడుతున్న ఆర్డీవో వినోద్ కుమార్

పెర్కిట్(ఆర్మూర్): 18ఏళ్లు నిండిన యువతీయువకులు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆర్డీవో, ఓటరు నమోదు అధికారి వినోద్ కుమార్ సూచించారు. ఆర్మూర్ మండలం చేపూర్ క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు శుక్రవారం ఆర్డీవో ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబరు 2, 3 తేదీల్లో రెండు రోజులు పాటు పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే బీఎల్‌వో, తహసీల్దార్ కార్యాలయంలో సైతం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్ శ్రీకాంత్, నాయబ్ తహసీల్దార్ విజయ్‌కాంత్ రావు, ఆర్ఐ అశోక్ సింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే



కాంగ్రెస్ జెండా ఎగురవేస్తున్న మోహన్‌రెడ్డి

మాక్లూర్: తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని అడవి మామిడిపల్లి గ్రామంలో శుక్రవారం ఆయన కాంగ్రెస్ జెండాను ఎగరవేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుందన్నారు. కేసీఆర్‌ను భూస్థాపితం చేయటానికి తెలంగాణ ప్రజలు కంకణం కట్టుకున్నారన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని ఓడించటంపై నిర్ణయం జరిగిపోయిందన్నారు. జీవన్‌రెడ్డి పాలనలో సంక్షేమం కన్నా వ్యక్తిగత దాడులు, వేధింపులే ఎక్కువ అన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులకు ఎన్నికల ప్రణాళికపై సూచనలు, సలహాలు చేశారు. మండల అధ్యక్షుడు రవి ప్రకాష్, నాయకులు పోశెట్టి, గంగాధర్‌గౌడ్, రాజేశ్వర్, పురుషోత్తం, వెంకటేశ్వర్‌రావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి





వేల్పూర్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు.. కోటగిరిలో..



మోర్తాడ్‌లో..

వేల్పూర్/రుద్రూర్/బోధన్/బాల్కొండ/మోర్తాడ్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో శుక్రవారం ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో వారు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శనలు చేపట్టారు. పలు మండలాల్లో స్థానిక తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





బోధన్‌లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు.. బాల్కొండలో..

సస్యరక్షణ చర్యలు పాటించాలి





హున్సాలో సోయా పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు.. ఫత్తేపూర్‌లో మాట్లాడుతున్న అధికారులు

బోధన్: పంటల సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలని రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. సాలూర మండలంలోని హున్సా, ఖాజాపూర్ గ్రామాల శివారులో చెరుకు, సోయా చిక్కుడు పంటలను శుక్రవారం వారు పరిశీలించారు. చెరుకు పంటకు కాండం తొలుచు పురుగు, పసుపు ఆకు తెగులు, వడలు తెగులు సోకినట్టు గుర్తించామని, సస్యరక్షణకు రైతులకు సూచనలు చేశామని శాస్త్రవేత్తలు తెలిపారు. శాస్త్రవేత్తలు రాకేష్, సాయిచరణ్, కృష్ణచైతన్య, నరేందర్, రైతులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై శిక్షణ

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం ఫత్తేపూర్ గ్రామంలో శుక్రవారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి సుమన్ మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. సాగులో సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. సర్పంచ్ కొత్తపల్లి లక్ష్మీ, ఎంపీటీసీ హన్మాండ్లు, సొసైటీ చైర్మన్ శ్రావణ్‌రెడ్డి, ఏఈవో నరేష్, ప్రీయునిక్ ఆయిల్‌పామ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం





మాక్లూర్‌లో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న వీవోఏలు.. ముప్కాల్ మండల కేంద్రంలో..

మాక్లూర్/బాల్కొండ/బోధన్ రూరల్: వీవోఏ(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్)లకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనాన్ని పెంచడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు మాక్లూర్, బాల్కొండ, బోధన్ మండలాల్లో వీవోఏలు శుక్రవారం సీఎం కేసీఆర్, మంత్రి ప్రశాంత్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ వేతనాలను రూ.3900 నుంచి రూ.5వేలకు, సంఘాల నుంచి 3వేలు మొత్తం రూ.8వేలకు పెంచుతు ప్రభుత్వం జీవోను విడుదల చేసిందన్నారు. వేతనాలను పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	ఖుషి (తెలుగు) - 12.40 లవ్ ఆల్-(తెలుగు) - 4.05, బెదురులంక (తెలుగు)-7.00, 10.10
స్క్రీన్-2 –	ఖుషి (తెలుగు) - 11.45, 3.10, 6.35, 10.00
స్క్రీన్-3 –	బెదురులంక (తెలుగు) - 11.45, 2.55 ఖుషీ (తెలుగు) 6.05, 9.30
స్క్రీన్-4 –	జైలర్ (తెలుగు)- 11.30,2.55, 6.20, 9.45

సంక్షిప్తం

వానరానికి అంత్యక్రియలు

ఆర్మూర్‌టౌన్: పెర్కిట్‌లోని జాతీయరహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వానరం మృతిచెందింది. దీంతో శుక్రవారం స్థానికులు బజరంగ్ దళ్ కార్యకర్తలకు సమాచారం అందించారు. జిల్లా సంయోజక్ రణధీర్, ఆర్మూర్ ప్రతినిధులు దిలీప్, లక్ష్మణ్‌లు పెర్కిట్‌లో మృతిచెందిన వానరానికి అంత్యక్రియలు నిర్వహించారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

రుద్రూర్: కోటగిరి మండలంలోని ఎత్తోండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గ్రామానికి చెందిన రాజశేఖర్ అందజేసిన స్కూల్ బ్యాగులను శుక్రవారం ఎంఈవో నాగనాథ్ పంపిణీ చేశారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాసామగ్రి..

బోధన్ రూరల్: మండలంలోని పెంటాకుర్దు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు శుక్రవారం ఫిజికల్ డైరెక్టర్ సుజాత ఆమె తండ్రి కొప్పూరి బాబురావు జ్ఞాపకార్థం క్రీడాసామగ్రి, ఇతర పరికరాలు అందించారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్కొండ మండలంలో..

బాల్కొండ: మండలంలోని చిట్టాపూర్‌కు చెందిన పారిశ్రామికవేత్త ఏనుగు దయానంద్‌రెడ్డి శుక్రవారం మండలంలోని విద్యార్థులకు క్రీడాపరికరాలను, దుస్తులను అందించారు. ఎంఈవో రాజేశ్వర్, మాజీ సర్పంచ్ గణేష్, పీడీ రాజుకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రకాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

బోధన్/ఎడపల్లి: బోధన్‌కు చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు మేడపాటి ప్రకాష్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బోధన్‌తోపాటు ఎడపల్లి మండలాల్లో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి, వేడుకలు నిర్వహించారు. అలాగే ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పలుచోట్ల అన్నదానాలు ఏర్పాటు చేశారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఎడపల్లి(బోధన్): వంటగ్యాస్ ధరలు తగ్గించడంతో మండలకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ నాయకులు పీఎం మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.నాయకులు వడ్డి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ డ్రెయినేజీ పనులు ప్రారంభం

వర్ని: మోస్రా మండలంలోని చింతకుంట గ్రామంలో శుక్రవారం సీసీ డ్రెయినేజీ నిర్మాణ పనులను ఎంపీపీ పిట్ల ఉమా శ్రీరాములు, సొసైటీ చైర్మన్ గంగారెడ్డి భూమిపూజ చేసి, ప్రారంభించారు. నాయకులు వంగ సాయగౌడ్, ఎంపీటీసీ రవి, ఉపసర్పంచ్ స్వామి, జీవన్ పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం

బాల్కొండ: మండల కేంద్రంలోని నిమిషాంబ దేవీ ఆలయంలో శుక్రవారం నకాశీ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అంతకుముందు భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

'మట్టికథ' చిత్ర యూనిట్‌కు అభినందన

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని క్షత్రీయ జూనియర్ కళాశాలలో గురువారం మట్టికథ సినిమా యూనిట్‌కు అభినందన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అల్జాపూర్ దేవేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ పల్లె కథాంశంగా చిత్రాన్ని రూపొందించి 9 అవార్డులు కైవసం చేసుకోవడం గర్వకారణం అన్నారు. అనంతరం హీరోను, చిత్ర యూనిట్ సభ్యులను సన్మానించారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

రుద్రూర్: రుద్రూర్, కోటగిరి మండలాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు శుక్రవారం బాన్సువాడ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పోచారం సురేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్ అద్భుతమైన పాలన, బాన్సువాడ నియోజకవర్గంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అమలు చేస్తున్నా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు.

భూమి పూజకు తరలిరావాలి

పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్‌లోని భీమన్న గుడి వద్ద ఆదివాసి నాయకపోడు సంఘ భవన నిర్మాణానికి ఈ నెల 3న నిర్వహించే భూమిపూజ కార్యక్రమానికి సంఘ సభ్యులు తరలిరావాలని సంఘం జిల్లా అధ్యక్షుడు గాండ్ల రాంచందర్ పిలుపునిచ్చారు. పెర్కిట్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

సొంతగూటికి దత్తాపూర్ ఎంపీటీసీ

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని దత్తాపూర్ ఎంపీటీసీ బాణావత్ గంగాదేవీ తిరిగి సొంతపార్టీ గూటికి చేరారు. గతంలో బీజేపీ నుంచి గెలిచిన గంగాదేవీ మధ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో ఉండలేక శుక్రవారం మళ్లీ బీజేపీలోకి వచ్చారు. బీజేపీ నాయకులు పైడి రాకేశ్ రెడ్డి గంగాదేవీకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

డ్రెయినేజీలకు స్థలం కేటాయించాలి

రుద్రూర్: కోటగిరిలోని బీసీ కాలనీలో రోడ్డు, మురికి కాల్వల నిర్మాణానికి స్థలం కేటాయించాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈమేరకు శుక్రవారం వారు తహసీల్ కార్యాలయానికి తరలివచ్చి తహసీల్దార్ ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇటీవల ఒక రియాల్టర్ కంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తమ నివాసాలకు ఇబ్బంది రాకుండా చూడాలని వారు కోరారు.

చెరుకు ఉత్పత్తిదారుల సంఘంలో సభ్యత్వం పొందాలి



మాక్లూర్: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి చెరుకు రైతు చెరుకు ఉత్పత్తిదారుల సంఘంలో చేరడానికి ముందుకు వచ్చి సభ్యత్వం తీసుకోవాలని సంఘం జిల్లా అధ్యక్షుడు మచ్చల నాగయ్య పేర్కొన్నారు. మండలంలోని బోర్గాం(కె)లో శుక్రవారం రైతులకు ఆయన సభ్యత్వం కల్పించారు. దేశవ్యాప్తంగా 10వేల రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. పెట్టుబడులు తక్కువ, రాబడి ఎక్కువ వచ్చి రైతుల ఆదాయం పెంచే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోను సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. సంఘం డైరెక్టర్ వేల్పూర్ భూమయ్య, అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు తడుకల కృష్ణగౌడ్, నగేష్, కిషన్, సాయగౌడ్‌లు పాల్గొన్నారు.